

బంగారు పాదుకలకు పూజలు నిర్వహిస్తున్న గవర్నర్

బంగారు పాదుకలకు గవర్నర్ ప్రత్యేక పూజలు

హైదరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామ మందిరానికి భక్తుడు కానుకగా ఇస్తున్న బంగారు పాదుకలకు గవర్నర్ డా. తమిళిసై సౌందర రాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన చల్లా శ్రీనివాస శాస్త్రి అయోధ్య రామమందిరానికి కానుకగా ఇచ్చేందుకు బంగారు పాదుకలు తయారు చేయించారు. ఆ పాదుకలకు గవర్నర్ తమిళిసై రాజ్‌భవన్‌లో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామమందిరం గర్భగుడిలో ఉంచే బంగారు పాదుకల్ని ప్రతి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటా రని గవర్నర్ అన్నారు. శ్రీరాముడికి అంకితభావంతో శ్రీనివాస శాస్త్రి చేసిన సేవల్ని ఆమె కొనియాడారు. శ్రీరాముడి పాదుకలకు జరిపిన పూజా కార్యక్ర మంలో రాజ్‌భవన్ అధికారులతోపాటు రాజ్‌భవన్ పరివార్ పాల్గొన్నారు.



షాదీముభారక్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

త్వరలోనే మరో రెండు పథకాల అమలు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారెంటీల్లోని మరో రెండు పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హయత్‌నగర్‌లోని అబ్దుల్లా పూర్‌మెట్ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం లోని 21 మంది లబ్ధిదారులకు మంజూరీ అయిన చెక్కులను మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అభయహస్తంలోని రూ. 500 గ్యాస్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకాలకు స్వీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణవిజయశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌దత్తు, ఎంపీడీవో మమతాబా య్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్ తదితరులు

దివ్యాంగుల సంక్షేమ భవనం ప్రారంభం

సరూర్‌నగర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ 27వ డివిజన్‌లోని మర్రి లక్ష్మమ్మ వెంచర్‌లో రూ.25లక్షల వ్యయంతో నిర్మిం చిన దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని మంగళవారం మేయర్ చిగిరింత పారిజాతా నర్సింహారెడ్డి, కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాం గుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు. మేయర్ పారిజాత మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎస్.అర్జున్, పలు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు


కొత్తపేట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకుంటామని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలి పారు. మంగళవారం ఆయన ఎస్ఆర్ఎల్ కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. ఈ పనులతో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్య క్షులు సుధాకర్, యాదయ్య, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ ఆలయంలో ఈస్ట్‌జోన్ డీసీపీ సాయిశ్రీ గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు

ఈస్ట్‌జోన్ డీసీపీకి సన్మానం

చంపాపేట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ లోని శ్రీ ధ్యానాంజనేయస్వామిని మంగళవారం ఈస్ట్‌జోన్ డీసీపీ సాయిశ్రీ గౌడ్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు డీసీపీకి ఆశీర్వచనాలు అందించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎల్బీనగర్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన డీసీపీని ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ ఈవో ఎం.శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మక ర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, బబ్బూరి ఆనంద్‌కుమార్ గౌడ్, మేక సురేందర్‌రెడ్డి, సాంబరాజు శైలజ, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



లూయిస్ బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న జస్టిస్ నాగమారుతీశర్మ, కళా జనార్దనమూర్తి, తదితరులు

లూయిస్ బ్రెయిలీ జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణ

చిక్కడపల్లి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అంధులకు ఒక లిపిని రూపొందిం చిన లూయిస్ బ్రెయిలీ జీవితం ప్రతి ఒక్కరికి ప్రేరణ ఇస్తుందని సీబీఐ న్యాయ స్థానం మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతీ శర్మ అన్నారు. త్యాగరాయ గాన సభ ఆధ్వర్యంలో శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో.. కార్యక్రమంలో భాగంగా మంగళవారం లూయిస్ బ్రెయిలీ సంస్మరణ సమావేశం గానసభ అధ్య క్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ నాగమా రుతీ శర్మ మాట్లాడుతూ అంధులు చదువుకు దూరం అవుతున్నారన్న వేదనతో బ్రెయిలీ వారి కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి ఆశాజ్యోతిగా వారి జీవితాలను వెలు గుమయం చేశారని అన్నారు. పరులకోసం పాటుపడే నిత్య స్మరణీయులు అని అన్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పరిచయాలతో ఆగమాగం..

- ఆన్‌లైన్‌గేమ్స్, స్నాప్‌చాట్‌లో యువతులకు వల
- ప్రేమ పేరుతో వేధింపులు
- పోలీసులను ఆశ్రయిస్తున్న అమ్మాయిలు



కౌన్సెలింగ్‌లో మాట్లాడుతున్న రాచకొండ షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్

హైదరాబాద్ సిటీ/ కొత్తపేట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక టెక్నాలజీ మోజులో పడి.. కొంతమంది మహిళలు, అమ్మాయిలు ఆన్‌లైన్ స్నేహాలకు అలవాటుప డుతున్నారు. ఆ తర్వాత ప్రేమ పేరుతో వారు పెట్టే వేధింపులు భరించలేక జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. రాచకొండ కమిషన రేట్ పరిధిలో గతనెలలో ఫోన్‌ద్వారా 60 మంది, వాట్సాప్ కాల్స్ ద్వారా 120 మంది, వివిధ రకాల సోషల్ మీడియా యాప్స్ ద్వారా 60 మంది పోకిరీలు మహిళలను వేధించారు. నేరుగా వేధించిన వారు -50 మంది ఉన్నారు.

స్నాప్‌చాట్‌లో వేధింపులు..

హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన మహి ళకు స్నాప్‌చాట్‌లో ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. కొద్దిరోజుల తర్వాత ప్రేమిస్తున్నా నంటూ అతను వేధించడం మొదలుపెట్టాడు. ఒప్పుకోకపోతే ఫొటోలు మార్ఫింగ్ చేసి మీ తల్లిదండ్రులకు పంపుతాను, సోషల్‌మీడియా లో పోస్టు చేస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేశాడు. దాంతో అతని వేధింపులు భరించలేని యువ తి షీటీమ్స్‌ను ఆశ్రయించింది. దాంతో రంగం లోకి దిగిన వనస్థలిపురం షీటీమ్స్ బృందం బాధిత మహిళ ద్వారానే స్నాప్‌చాట్‌లో డెకాయ్ ఆపరేషన్ చేసి పోకిరీ ఆకట్టించారు. అనంతరం హయత్‌నగర్ పోలీసులు నిందితు డిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

ఆన్‌లైన్ గేమ్స్‌లో పరిచయంతో..

కుషాయిగూడకు చెందిన బాలికకు ఆన్‌లై న్ గేమింగ్ అప్లికేషన్ (లూడో)లో ఓ యువకు డు పరిచయం అయ్యాడు. ఆ తర్వాత ఇన్‌స్టా గ్రామ్ ఖాతాలో పరిచయం చేసుకున్నారు. కొ న్ని నెలల పరిచయం తర్వాత ప్రేమిస్తున్నట్లు చెప్పి వేధించేవాడు. బాలిక అతనితో మాట్లా డటం మానేయడంతో కక్షపెంచుకున్న యువ కుడు తన వద్ద ఉన్న ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టి ప రువు తీస్తానని బ్లాక్‌మెయిల్ చేయడం ప్రా రంభించాడు. దాంతో బాలిక షీటీమ్స్‌ను ఆశ్ర యించడంతో కుషాయిగూడ పోలీసులు నింది తుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

- రాచకొండ కమిషనరేట్‌లో గత నెలరో జుల్లో 224మంది పోకిరీలు, ఆకతాయిల భరతం పట్టారు. వారిలో 140మంది మేజర్స్, 84మంది మైనర్లు ఉన్నారు. వారికి తల్లిదం డ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు..

మహిళలు, కళాశాల అమ్మాయిలను, విద్యార్థినులను వేధించే పోకిరీలు, ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న బాధిత మహి ళలు సైతం వాటిని మౌనంగా భరించొద్దు. ధైర్యంగా పోలీసులకు, షీటీమ్స్ ఫిర్యాదు చేయాలి. లేదంటే ఉన్నచోటు నుంచే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయొచ్చు. డయల్-100, వాట్సాప్ నంబర్ 8712662111తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు ఆయా ప్రాంతాల్లోని షీటీమ్స్ బృందాలను సంప్రదించొచ్చు. భువనగిరి షీటీమ్స్ - 8712662598, చౌటుప్పల్ - 8712662599, ఇబ్రహీంపట్నం - 8712662600, కుషాయిగూడ - 8712662601, ఎల్బీనగర్ - 8712662602, మల్కాజిగిరి - 8712662603, వనస్థలిపురం - 8712662604 షీటీమ్స్ నెంబ ర్లలో ఫిర్యాదు చేయవచ్చు. బాధిత మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

\- ఉషా విశ్వనాథ్, డీసీపీ షీటీమ్స్, ఉమెన్ సేఫ్టీ వింగ్, రాచకొండ

ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ

- పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 24 వార్డుల్లో 17 వేల దరఖాస్తులు
- 35 మంది అధికారులు, సిబ్బందితో డేటా ఎంట్రీ
- ఈ నెల 17లోగా ఎంట్రీ పూర్తి.. కమిషనర్ రవీందర్‌రెడ్డి



ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ఆరు గ్యారెంటీల అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన సంగతి తెలి సిందే. ఈ నెల 6న దరఖాస్తుల స్వీకరణ ముగిసిన వెంటనే పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ అధికారులు దరఖాస్తుల డేటా ఎంట్రీలో నిమ గ్నమయ్యారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా దరఖాస్తుల డేటా ఎంట్రీ చేస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి స్ప ష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వా ర్డుల్లో మొత్తం 17 వేల దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అభ యహస్తం ఆరు గ్యారెంటీలకు సంబంధించి 14,158 దరఖాస్తులు, ఇతర వాటికి సంబం ధించి 2,842 దరఖాస్తులు వచ్చినట్లు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని శ్రే యాస్ ఇంజనీరింగ్ కళాశాలలో డేటా ఎంట్రీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ము న్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి మొత్తం 35 మంది డేటా ఎంట్రీ చేస్తున్నారన్నారు. 3వ వార్డు కళానగర్‌లో అత్యధికంగా 1124 దరఖా స్తులు రాగా 10వ వార్డులో కేవలం 283 దర ఖాస్తులు మాత్రమే వచ్చినట్లు తెలిసింది.

వార్డుల వారీగా దరఖాస్తులు..

వార్డు		వార్డు	
1	874	13	585
2	988	14	372
3	1,124	15	769
4	828	16	804
5	684	17	649
6	401	18	824
7	758	19	572
8	688	20	692
9	448	21	755
10	283	22	929
11	559	23	749
12	672	24	993

కంప్యూటరీకరణలో తప్పులు దొర్లొద్దు

సరూర్‌నగర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణలో తప్పులు దొర్లకుండా చూడాలని, ఆపరేటర్లు ఏకాగ్రతతో ఈ ప్రక్రి యను పూర్తి చేయాలని కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్ సూచించారు. మీర్‌పేట్ కార్పొ రేషన్‌కు సంబంధించిన దరఖాస్తుల కంప్యూట రీకరణ ప్రక్రియ మీర్‌పేట్‌లోని టీఆర్ఆర్ పాలి టెక్నిక్ కాలేజీలో నిర్వహిస్తునారు. ఈ క్రమంలో మంగళవారం కమిషనర్ ఎ.వాణీ రెడ్డి, ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్‌రె డ్డితో కలిసి ఆర్డీవో సూరజ్‌కుమార్ కాలేజీని సందర్శించి డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి టెక్నికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్.వెంకట్‌రెడ్డి, ఆర్వో డి.అం జన్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేట, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ కొన సాగుతుంది. మలక్‌పేట నియోజకవర్గం పరి ధిలోని దరఖాస్తులన్ని ఓల్డ్‌మలక్‌పేటలోని అఫ్జల్‌నగర్ కమ్యూనిటి హాల్‌లో ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేస్తున్నారు. మంగళవారం వర కు 8 వేల దరఖాస్తుల ఎంట్రీ పూర్తయింది. 70 మంది అపరేటర్లతో డాటా ఎంట్రీ కొనసా గుతుంది. నియోజకవర్గంలో అభయహస్తం కింద 72,469, ఇతర సమస్యలతో 23,500 దర ఖాస్తులు వచ్చాయి. వారం రోజుల్లో ఎంట్రీ పూర్తయ్యే విధంగా అధికారులు ప్రణాళిక రూ పొందించుకుని ఆపరేటర్లను ఎప్పటికప్పుడు మానిటరింగ్‌చేస్తూ ప్రజాపాలన యాప్‌లో వివరాలన్ని నమోదు చేయిస్తున్నారు.

చెత్త పారవేసే వారికి అవగాహన కార్యక్రమాలు

చాదర్‌ఘాట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముసారాంబాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం బహిరంగంగా రోడ్ల పక్కన చెత్త పారవేసే వారికి జీహెచ్ఎంసీ సానిటేషన్ సిబ్బంది, రాంకీ సిబ్బంది అవగా హన కార్యక్రమాలను నిర్వహించారు. జీహెచ్ ఎంసీ మలక్‌పేట సర్కిల్-6 సానిటేషన్ ఇన్‌చార్జి వెంకట్‌రాజు, సానిటేషన్ సూపర్‌వై జర్ గోవింద్‌రెడ్డి, రాంకీ జోనల్ ఇన్‌చార్జి నందకిశోర్‌తో పాటు పలువురు సిబ్బంది బహిరంగంగా చెత్త పారవేసే వారిని గుర్తించి అవగాహన కల్పించారు. ఇళ్ల వాసులతోపాటు, వాణిజ్య వ్యాపారులు, వీధి వ్యాపారులు తప్ప నిసరిగా చెత్తను ఇంటింటికి, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు ముందుకు వచ్చే స్వచ్ఛ ట్రాలీలో మాత్రమే వేయాలని అన్నారు. ఏ ఒక్కరూ కూడా బహిరంగంగా చెత్తను రోడ్ల పక్కన పారవేయకూడదని సూచించారు. బహిరం గంగా పారవేసే చెత్త కుప్పలను ఎప్పటిక ప్పుడు తొలగించడంలో రాంకీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని, దీంతో దిల్‌సుఖ్‌నగర్ లోని గౌడ సంఘం స్మశానవాటిక పక్కన, భాష్యం స్కూల్ పక్క వీదిలో, లక్ష్మీ ఫర్నిచర్ లేన్‌లోని రోడ్లన్ని అపరిశు భ్రంగా మారుతున్నాయని సానిటేష న్ ఇన్‌చార్జి వెంకట్‌రాజు, సానిటేష న్ సూపర్‌వైజర్ గోవింద్‌రెడ్డిలు కలిసి రాంకీ జోనల్ ఇన్‌చార్జి నంద కిశోర్‌కు ఫిర్యాదు చేశారు. సకాలంలో చెత్తను తరలించే వాహ నాలు రానికారణంగా చెత్త రోడ్డు సగభాగాన్ని ఆక్రమిస్తున్నాయ న్నారు. ఇక స్వచ్ఛట్రాలీ ఆటోలు కూడా ప్రతిరోజు క్రమం తప్పకుండా ఇళ్లు, వ్యాపార కేంద్రాల నుంచి చెత్తను తీసుకెళ్లేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గోవింద్‌రెడ్డి తెలి పారు. ఎస్ఎఫ్ఏ వై.శ్రీనివాస్‌తోపాటు పలు వురు పాల్గొన్నారు.



చెత్త ప్రాంతాలను పరిశీలిస్తున్న శానిటేషన్ ఇంఛార్జి వెంకట్‌రాజు, ఎస్ఎస్ గోవింద్‌రెడ్డి, రాంకీ జోనల్ ఇన్‌ఛార్జి నందకిశోర్

ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు

చాదర్‌ఘాట్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ ఆధ్వర్యంలో నడుపుతున్న ప్రత్యేక బస్సులతో మహాత్మాగాంధీ బస్‌స్టేషన్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్, ఎల్బీనగర్ కంట్రోలింగ్ పాయిం ట్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని రీజి నల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈమేరకు మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ లో ఎల్బీనగర్, సుల్తాన్‌బజార్, సౌత్ జోన్, సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీలు నవీన్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణలతో రీజి నల్ మేనేజర్ సమావేశమయ్యారు. ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నడిచే సంక్రాంతి ప్రత్యేక బస్సులతో ట్రాఫిక్ సమస్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

13 నుంచి కరణ్‌బాగ్ మల్లన్న స్వామి జాతర

- మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

సైదాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): 400 సంవత్సరాలకు పైగా పురాతనమైన భాగ్యనగరంలోనే ప్రసిద్ధిగాంచిన సైదాబాద్ కరణ్‌బాగ్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవా లయ ఉత్సవాలు, జాతర ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేం దుకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు ఈ వేడుకలు ఒగ్గు పూజారి మారయ్య బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ప్రారంభం రోజు 13న ఉదయం మేలుకొలుపు, అభిషేకం, బిల్వా ర్చన, సాయంత్రం గంగతెప్ప, మల్లన్న స్వామి ఊరేగింపు. 14న కొట్నం, బలిజ మేడల దేవి, గొల్లకేతమ్మ శ్రీ బలిజమేడదేవి, గొల్ల కేతమ్మ సమేతశ్రీ మల్లన్న స్వామి కళ్యాణం, తదిపరి సదరు పటం, అగ్నిగుండాలు, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి మల్లన్న స్వామి ఊరేగింపు, 15న రేణుకా ఎల్లమ్మ, నల్లపోచమ్మ, మహం కాళీ అమ్మవార్లకు బోనాలు, వడిబియ్యం కార్య క్రమాలు ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ వేడుకలకు పెద్దఎత్తున తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయసిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



ఆలయంలో కొలువుదీరిన బలిజ మేడలాదేవి, గొల్లకేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి

ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వ హించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఉత్సవాలకు రాష్ట్రమం త్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాజ కీయ నేతలు పెద్దఎత్తున హాజరుకాను న్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా అన్ని చర్యలు చేపట్టాం

\- వీఎస్‌వీ సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

- రూ.1.80 లక్షల విలువ చేసే 9 కిలోల గంజాయి స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయితో నిందితులు

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): నింబంధన లకు విరుద్ధంగా ఆంధ్రా నుంచి గంజాయి రవాణా చేస్తూ నగ రంలో విక్రయిస్తున్న ఇద్దరు విక్రేతలను చైతన్యపురి పోలీ సులు అరెస్ట్ చేసి, రూ.1.80 లక్షల విలువ చేసే 9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకు న్నారు. చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ నాగార్జున వెల్లడించిన వివ రాల ప్రకారం.. గద్వాల జిల్లా రాజోలికి చెందిన టి.రమేష్ (27) దిల్‌సుఖ్‌నగర్ ద్వారకా పురం కాలనీలో నివాసం ఉంటున్నాడు. వనపర్తి జిల్లా రాయనిపల్లికి చెందిన కె.బ్రహ్మానాయుడు (26) ఉద్యోగం చూసుకునేందుకు నగరానికి వచ్చి చిన్ననాటి స్నేహితుడైన రమేష్ ఇంటికి వచ్చి అతనితోపాటే ద్వారకాపురంలో నివాసం ఉంటున్నాడు. 3 నెలలుగా గంజాయికి అలవాటు పడిన వారికి డబ్బులు సరిపోకపోవడంతో తామే గంజాయి విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా అరకుకు వెళ్లారు. అక్కడ గంజాయి సప్లయర్ నారాయణతో పరిచయం ఏర్పడింది. దీంతో నారాయణ ద్వారా అరకులో గంజాయి కొనుగోలు చేసి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా నగరానికి గంజాయిని తీసుకవచ్చి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీన ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో బ్రహ్మానాయుడు, రమేష్‌లు ఇద్దరు వైజాగ్ వెళ్లారు. అక్కడ నారాయణ వద్ద 9 కిలోల గంజాయి కొనుగోలు చేసి ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ఆ గంజాయిని తీసుకుని 8వ తేదీ ఉదయం నగరానికి వచ్చారు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం దిల్‌సుఖ్‌నగర్‌లో విక్రయించేందుకు యత్నిస్తుండగా సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు వారిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారినుంచి 9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకు న్నారు. విచారించగా గతకొన్ని నెలలుగా గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకరిం చారు. చైతన్యపురి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

(5వ పేజీ తరువాయి)

ఫెస్టివల్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారు తమ ఇంట్లోనే తయారుచేసిన 400 రకాల స్వీట్లతో పాటు తెలంగాణ వంటకా లను ఈ సందర్భంగా ఏర్పాటు చేసే ఫుడ్ కోర్టులో విక్రయిస్తారని చెప్పారు. వీక్షకులను ఆకట్టుకునేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళ లకు పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో శైలజారామ య్యర్‌తో పాటు పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాల కులు మామిడి హరికృష్ణ, క్లిక్ సంస్థ ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్, ఇంటర్నే షనల్ కైట్ ఫ్లైయర్ పవన్ సోలంకి తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని రాణించాలి

మన్సూరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటే సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.రామ్మోహన్, డాక్టర్ శ్రీనివాస్ శర్మలు అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఐరెడ్డి గార్డెన్స్ సమీపంలోని జాన్సన్ గ్రామర్ పాఠశాల వార్షిక వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.రా మ్మోహన్, డాక్టర్ శ్రీనివాస్ శర్మలు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జాన్సన్ గ్రామర్ విద్యాసంస్థల డైరెక్టర్ సురేష్, లక్ష్మీవిశ్వనాథ్, అడ్మిన్ అపర్ణ, విద్యావ్యాస్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇనాంగూడలో 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ పీహెచ్‌సీ, బ్యాంక్ ఆఫ్ బరోడా సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఇనాంగూడ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అంతటి యశోద ఊషయ్యగౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో డీఎంహెచ్ఓ ధరణి, డాక్టర్ సత్యప్రకాష్, డాక్టర్. కల్పన, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రమేష్, బ్రదర్ సింగ్, ఉప సర్పంచ్ దేశం అఖిలేష్‌గౌడ్, హెచ్ ఈవో లక్ష్మినారాయణ, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి 19వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024

చాదర్‌ఘాట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముసారాంబాగ్ ఎస్బీహెచ్ కాలనీలోని జీహెచ్ఎంసీ క్రీడా మైదానంలో ఈనెల 21 నుంచి 19వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024 పోటీలు నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. టోర్నమెంట్ వివరాలకు 9866331280 ద్వారా సంప్రదించవచ్చు.

నూతన కమిటీ ఏర్పాటు...

దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా సామ ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షునిగా కె.శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనిల్ జాదవ్, ఉపాధ్యక్షు లుగా డి.వెంకటేశం, గంగుల వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కె.వెంకటరెడ్డి, బి.శ్రీనివాసరాజు, కోశాధికారిగా ఎ.రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎ.రామకృష్ణ ఎన్నికయ్యారు. కార్యవర్గసభ్యు లుగా ఎంఎస్‌రావు, ఐ.శ్రీనివాసమూర్తి, జె.జగన్మోహన్‌రెడ్డి, జె.మోహన్‌రెడ్డి, బి.సిం హాచలం, ఎ.శ్రీనివాసరావు, పి.కృష్ణకిరణ్‌లను ఎన్నుకున్నారు.



ప్రాజెక్టు సీఈతో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

సైదాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు సుమారు రూ.525 కోట్ల వ్యయంతో చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పను లను మంగళవారం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ దేవానంద్ పరిశీలించారు. ప్రతిపాదిత బ్రిడ్జి నిర్మాణ నమూనాను మార్చడంపై బీజేపీ నేతలు తీవ్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నేతలు గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రాస్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అధికారులు ఓ వర్గానికి అనుకూలంగా బ్రిడ్జి నిర్మాణాన్ని మార్చుతున్నారని ఆరోపణలు చేశారు. ఈ విషయమై గ్రేటర్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు సీఈ నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం మారిస్తే పురాతన హనుమాన్ దేవాలయంపై నుంచి బ్రిడ్జి వస్తుందని, దీంతో హిందువుల మనోభవాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని నేతలు వివరించారు. ఈ కార్యక్ర మంలో సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సహదేవ్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.